# మంజూరు లేఖ

ఋణ ఖాతా నం:
దరఖాస్తు నం:
బిసి బ్రాంచ్:

బార్‌కోడ్

ప్రియమైన సర్/మేడమ్,

తేదీ: ..........................

విషయము: జాయింట్ లయబిలిటీ గ్రూపు లోన్‌లు (జెఎల్‌జి)

ఆర్‌బిఎల్ బ్యాంకును ఎంచుకున్నందుకు మీకు ధన్యవాదాలు. ఈ లేఖ యొక్క షెడ్యూల్ 1 గా జతపరచబడిన వాస్తవపత్రములో మీ లోన్ వివరాలు అందుబాటులో ఉన్నాయి.

| | | | | | |
|---|---|---|---|---|---|
| **ఋణగ్రహీత పేరు** | | **భర్త/తండ్రి పేరు** | | **కస్టమరు ఐడి** | |
| **గ్రూప్ పేరు** | | **కేంద్రము పేరు** | | **సేవింగ్స్ ఖాతా నం.** | |

ఋణ సదుపాయాలను మంజూరు చేయాలని కోరుతూ పెట్టుకున్న మీ దరఖాస్తు మరియు తదుపరి స్పష్టత మరియు ఉత్తర ప్రత్యుత్తరాలకు సంబంధించి, నిబంధనలు మరియు షరతుల పైన లోన్ మంజూరు చేయడానికి మేము సంతోషిస్తున్నాము, దాని వివరాలు ఈ లేఖకు జతపరచిన వాస్తవపత్రములో ఇవ్వబడ్డాయి.

మాతో ఉన్న మీ ఖాతాలన్నింటికీ మీ కస్టమర్ ఐడి విశిష్టమైనది అని దయచేసి గమనించండి. మీచే ఎంచుకోబడిన ఖాతా రకం ప్రాతిపదికన మీ ఖాతా మీకు ప్రత్యేకమైన శ్రేణి సేవలను అందజేస్తుంది.

మా ఉత్పత్తులు మరియు సేవలు, షరతులు మరియు నిబంధనలు మరియు ఛార్జీల షెడ్యూలుపై సమాచారం స్థానికంగా మాట్లాడే భాషలో మా వెబ్‌సైట్ లో అందుబాటులో ఉంది https://rblbank.com/

దయచేసి మా వద్ద ఉన్న మీ ఖాతాలో తిరిగిచెల్లింపు/చెల్లింపు కోసం ఆర్‌బిఎల్ బ్యాంక్ లిమిటెడ్ యొక్క అధీకృత వ్యక్తికి లేదా బ్యాంకుచే నియమించబడిన బిజినెస్ కరస్పాండెంట్ అధికారులకు మాత్రమే చెల్లించండి.

మీ విశ్వాసపాత్రుడు,
ఆర్‌బిఎల్ బ్యాంక్ లిమిటెడ్ వారి తరఫున

**Mayank Rai**
**Head - Micro Finance Business**
**అధీకృత హోదా అధికారి**

ఋణగ్రహీత సంతకం/బొటనవ్రేలి ముద్ర

ఋణగ్రహీత పేరు: ..........................................

## ముఖ్య వాస్తవాల ప్రకటన

### భాగం 1 (వడ్డీ రేటు మరియు ఫీజులు/ఛార్జీలు)

| | | | | |
|---|---|---|---|---|
| 1 | **లోన్ ప్రతిపాదన/ ఖాతా నం.** | | **లోన్ యొక్క రకము** | |
| 2 | **మంజూరైన లోన్ మొత్తం (రూపాయలలో)** | | | |
| 3 | **బట్వాడా షెడ్యూలు**<br>(i) దశల వారీగా బట్వాడా లేదా 100% ముందస్తుగానే.<br>(ii) ఒకవేళ ఇది దశ వారీ అయితే, లోన్ ఒప్పందపత్రములో సంబంధిత వివరాలను కలిగియున్న క్లాజును కనబరచండి | | | |
| 4 | **లోన్ వ్యవధి (నెలలలో)** | | | |
| 5 | **వాయిదా వివరాలు** | | | |

| వాయిదాల రకము | ఇపిఐ ల సంఖ్య | ఇపిఐ (₹) | తిరిగిచెల్లింపు యొక్క ప్రారంభం, మంజూరు అనంతరం |
|---|---|---|---|
| | | | |

| | | |
|---|---|---|
| 6 | **వడ్డీ రేటు (%) మరియు రకం (ఫిక్స్డ్ లేదా ఫ్లోటింగ్ లేదా హైబ్రిడ్)** | **రేటు %        , రకం:** |
| 7 | **ఫ్లోటింగ్ వడ్డీ రేటు అయి ఉన్న పక్షములో అదనపు సమాచారము** | |

| రెఫరెన్స్ బెంచ్‌మార్క్ | బెంచ్‌మార్క్ రేటు (%) (బి) | విస్తరణ (%) (ఎస్) | అంతిమ రేటు (%) ఆర్ = (బి) + (ఎస్) | రీసెట్ కాలవ్యవధి (నెలలు) | | రెఫరెన్స్ బెంచ్‌మార్క్ లో మార్పు యొక్క ప్రభావం (25 bps కొరకు 'ఆర్' లో మార్పు, ఇందులో మార్పు:) | |
|---|---|---|---|---|---|---|---|
| | | | | బి | ఎస్ | ఇపిఐ (₹) | ఇపిఐ ల సంఖ్య |
| | | | | | | | |

| | | | | | |
|---|---|---|---|---|---|
| 8 | **ఫీజు/ ఛార్జీలు (జిఎస్‌టి వంటి పన్నులతో కలిపి)** | | | | |
| | | ఆర్‌బిఎల్ బ్యాంక్ కు చెల్లించదగినది (ఎ) | | ఆర్‌బిఎల్ బ్యాంక్ ద్వారా తృతీయపక్షానికి చెల్లించదగినది (బి) | |
| | | ఒక-సమయం/ రికరింగ్ | మొత్తము ( ₹లో) జిఎస్‌టి కలుపుకొని లేదా శాతము (%) వర్తింపును బట్టి | ఒక-సమయం/రికరింగ్ | మొత్తము (₹ లలో) లేదా శాతము (%) వరింపును బట్టి |
| (i) | లోన్ ప్రాసెసింగ్ రుసుములు | | | | |
| (ii) | బీమా ఛార్జీలు (ప్రీమియం)<br>• జీవిత బీమా<br>• హాస్పీక్యాష్ | | | | |
| (iii) | వాల్యుయేషన్ ఫీజు | | | | |
| (iv) | ఏదైనా ఇతరము (దయచేసి ప్రత్యేకంగా పేర్కొనండి) | | | | |
| 9 | **వార్షిక శాతము రేటు (APR) (%)** | | | | |

| | | |
|---|---|---|
| **10** | **కంటింజెంట్ ఛార్జీల వివరాలు (₹ లలో లేదా %, వర్తింపును బట్టి) ఒకవేళ వర్తిస్తే, ప్రభుత్వ/ఆర్‌బిఐ నిర్దేశాల ప్రకారము పన్నులు /ఇతర చట్టబద్ధ విధింపులు మినహాయించి ఋణగ్రహీతకు విధించబడేవి** | |
| (i) | ఆలస్యపు చెల్లింపుల విషయంలో అపరాధ ఛార్జీలు, ఏవైనా ఉంటే | |
| (ii) | ఇతర అపరాధ ఛార్జీలు, ఏవైనా ఉంటే | |
| (iii) | జప్తు ఛార్జీలు (రుణం ముందస్తు చెల్లింపు విషయంలో), వర్తించినట్లయితే | |
| (iv) | ఫ్లోటింగ్ రేటు నుండి ఫిక్సెడ్ రేటుకు మరియు అటుదిటుగా మార్పిడి చేసినందుకు ఛార్జీలు | |
| (v) | ఏవేని ఇతర ఛార్జీలు (దయచేసి ప్రత్యేకంగా పేర్కొనండి) | |

**భాగం 2 (ఇతర పరిమాణాత్మక సమాచారము)**

| | | |
|---|---|---|
| 1 | లోన్ ఒప్పందపత్రము యొక్క క్లాజు సంబంధించి వరకు వసూలు చేసుకొను ఏజెంట్ల నిమగ్నత | |
| 2 | విజ్ఞప్తి పరిష్కార పద్ధతిని వివరించే లోన్ ఒప్పందపత్రము యొక్క క్లాజు | |
| 3 | ఫోన్ నంబర్ మరియు ఇమెయిల్ ఐడి, నోడల్ విజ్ఞాపనల ప్రస్తావన అధికారి[1]గారిది | |
| 4 | లోన్ ప్రస్తుతం లేదా భవిష్యత్తులో అయినా ఇతర ఆర్ఈ లకు లేదా సెక్యూరిటైజేషన్ కి బదిలీకి లోబడి ఉంటుంది (అవును/ లేదు) | |
| 5 | సమన్వయాత్మక లెండింగ్ ఏర్పాట్ల (ఉదా., సహ-లెండింగ్/ ఔట్‌సోర్సింగ్) క్రింద అప్పు ఇస్తున్న పక్షములో, ఈ క్రింది అదనపు వివరాలను పొందుపరచవలసి ఉంటుంది: - | |

| మూలాధారమైన ఆర్ఈ పేరు, దాని నిధుల నిష్పత్తితో పాటు | భాగస్వామి ఆర్ఈ పేరు, దాని నిధుల సమకూర్పు వంతుతో సహా | సమ్మిళిత వడ్డీ రేటు |
|---|---|---|
| | | |

| | | |
|---|---|---|
| 6 | డిజిటల్ లోన్‌ల విషయంలో, ఈ క్రింది నిర్దిష్ట వెల్లడింపులను పొందుపరచవలసిరావచ్చు: | |
| (i) | ఆర్ఈ యొక్క బోర్డు ఆమోదిత పాలసీ విషయంగా, కూలింగ్ ఆఫ్/ లుకప్-వ్యవధి సమయములో లోన్ యొక్క ముందస్తు చెల్లింపుపై ఋణగ్రహీతకు ఎటువంటి అపరాధరుసుము విధించబడదు | |
| (ii) | రికవరీ ఏజెంటుగా పనిచేసే మరియు ఋణగ్రహీతను చేరుకోవడానికి అధికారం ఇవ్వబడియున్న ఎల్.ఎస్.పి యొక్క వివరాలు | |

**అనుబంధము B**

**రిటైల్ మరియు MSME లోన్‌ల కొరకు APR యొక్క కంప్యుటేషన్ కొరకు ప్రదర్శనాత్మక వివరణ**

| వ. సం. | పారామితి | వివరాలు |
|---|---|---|
| 1 | మంజూరైన లోన్ మొత్తం (రూపాయలలో) | |
| 2 | లోన్ కాలావధి (సంవత్సరాలు/నెలలు/ రోజులలో) | |
| a) | నాన్-ఈక్వేటెడ్ పీరియాడిక్ లోన్‌ల విషయంలో అసలు మొత్తాన్ని చెల్లించడానికి వాయిదాల సంఖ్య | |
| b) | ఇపిఐ యొక్క రకం<br>ప్రతి ఇపిఐ యొక్క మొత్తము (రూపాయలలో) మరియు ఇపిఐ ల సంఖ్య (అనగా., నెలవారీ వాయిదాల విషయంగానైతే ఈఎంఐ ల సంఖ్య) | |
| c) | క్యాపిటలైజ్ చేయబడిన వడ్డీ, ఏదైనా ఉంటే, దాని చెల్లింపుకు వాయిదాల సంఖ్య | |
| d) | తిరిగిచెల్లింపు యొక్క ప్రారంభం, మంజూరు అనంతరం | |
| 3 | వడ్డీ రేటు రకం (ఫిక్స్‌డ్ లేదా ఫ్లోటింగ్ లేదా హైబ్రిడ్) | |
| 4 | వడ్డీ రేటు | |
| 5 | మంజూరు చేయబడిన తేదీ నాటికి ఉన్న వడ్డీ రేటు ప్రకారము మొత్తం లోన్ కాలావధి అంతటా విధించబడే మొత్తం వడ్డీ సొమ్ము (రూపాయలలో) | |
| 6 | చెల్లించదగిన ఫీజు/ ఛార్జీలు (రూపాయలలో) | |
| A | ఆర్‌బిఎల్ బ్యాంక్ కు చెల్లించదగినది | |
| B | ఆర్‌బిఎల్ బ్యాంక్ ద్వారా మార్గం చూపబడిన తృతీయ-పక్షానికి చెల్లించదగినది | |
| 7 | నికర పంపిణీ మొత్తం (1-6) (రూపాయలలో) | |
| 8 | ఋణగ్రహీతచే చెల్లించబడవలసిన మొత్తం సొమ్ము (1 మరియు 5 యొక్క కూడికమొత్తం) (రూపాయలలో) | |
| 9 | వార్షిక శాతం రేటు - అమలులో ఉండే వార్షికం చేయబడిన వడ్డీ రేటు (శాతములో) | |
| 10 | షరతులు మరియు నిబంధనల ప్రకారము బట్వాడా యొక్క షెడ్యూలు | |
| 11 | వాయిదా చెల్లింపు యొక్క గడువు తేదీ మరియు వడ్డీ | |

**నుబంధము C**

RBL BANK
apno ka bank

## A. జాయింట్ లయబిలిటీ గ్రూపు (జెఎల్‌జి) యొక్క వివరాలు:

తిరిగిచెల్లింపు తేదీ వరకూ కూడగట్టబడిన వడ్డీతో పాటు సదరు లోన్ మొత్తాన్ని తిరిగి చెల్లించడానికి గ్రూప్ సభ్యుడు(లు) ఉమ్మడిగా మరియు అనేకంగా బాధ్యులై ఉంటారు.

| వ. నం | మెంబర్ పేరు | లోన్ ఖాతా నంబరు | లోన్ మొత్తము |
|---|---|---|---|
| | | | |
| | | | |
| | | | |
| | | | |

# జాయింట్ లయబిలిటీ గ్రూపు ("జెఎల్‌జి") కొరకు షరతులు మరియు నిబంధనలు

## A. జెఎల్‌జి లోన్ కు నిర్దిష్టమైన నిబంధన:

1. నేను/మేము జాయింట్ లయబిలిటీ గ్రూప్ (జెఎల్‌జి) లోన్ ప్రోగ్రామ్ క్రింద ఆర్‌బిఎల్ బ్యాంక్ లిమిటెడ్ ("బ్యాంక్") నుండి ఋణ సదుపాయాన్ని ("లోన్") పొందాను/ము; లోన్ దరఖాస్తు మరియు ఇతర సంబంధిత డాక్యుమెంట్లలో (సమిష్టిగా "**లోన్ డాక్యుమెంట్**" గా సూచించబడుతుంది) కనబరచిన విధంగా దాని వడ్డీ మరియు ఇతర ఛార్జీలు/వ్యయం/ఖర్చులతో పాటు ఋణాన్ని తిరిగి చెల్లించడానికి నేను ఉమ్మడిగా మరియు అనేకంగా బాధ్యత వహిస్తాను. తగ్గిపోతున్న నిల్వమొత్తం ఆధారంగా వడ్డీ విధించబడుతుంది.
2. ఆర్‌బిఎల్ బ్యాంక్ నాకు ఈ క్రింది విషయాలను తెలియజేసిందని నేను నిర్ధారిస్తున్నాను:
    a. రు. 25,000 కంటే ఎక్కువ లోన్ మొత్తం కొరకు ప్రాసెసింగ్ రుసుము (వాపసు చేయబడదు) వసూలు చేయబడుతుంది;
    b. లోన్ పరిమాణం / మంజూరు ప్రక్రియలకు సంబంధించి బ్యాంక్ లేదా దాని ప్రతినిధులెవరూ నాకు ఎటువంటి నిబద్ధతలు చేయలేదు లేదా ఏవైనా మళ్ళింపు / మాఫీలను వాగ్దానం చేయలేదు. తదుపరిగా, ఈ లోన్ దరఖాస్తుకు సంబంధించి నేను ఆర్‌బిఎల్ బ్యాంక్ యొక్క ఏ ప్రతినిధికి గానీ (లేదా) ఎవరేని తృతీయ పక్షానికి గానీ ఎటువంటి చెల్లింపునూ నగదు రూపములో గానీ, బేరర్ చెక్కు రూపములో గానీ, లేదా వస్తు రూపములో గానీ ఇవ్వలేదు;
    c. కనబరచిన షరతులు మరియు నిబంధనలు అన్నింటినీ ఆర్‌బిఎల్ బ్యాంక్ ప్రతినిధి నాకు అర్థమయ్యే భాషలో వివరించారని నేను ఇందుమూలంగా ప్రకటిస్తున్నాను;
    d. తదుపరిగా నేను నా ఆర్‌బిఎల్ బచత్/సేవింగ్ ఖాతాకు, లోన్ క్రింద నేను చెల్లించవలసి ఉన్న ఈఎంఐ యొక్క తిరిగిచెల్లింపును డెబిట్ చేయడానికి బ్యాంకుకు అధికారం ఇస్తున్నాను.
3. నేను ఆర్.బి.ఎల్ బ్యాంకు వారికి నా నివాస లేదా ఉద్యోగ / వ్యాపార చిరునామా లేదా నా ఋణ చరిత్రను ప్రభావితం చేసే అటువంటి మార్పులను వ్రాతపూర్వకంగా తెలియపరుస్తానని హామీ ఇస్తున్నాను. నా/మా నివాసం/సంప్రదింపు సమాచారం/ఉద్యోగం, పేరు మొదలైన వాటిలో మార్పు గురించి ఎప్పటికప్పుడు బ్యాంక్ కి తెలియజేయడానికి మరియు అటువంటి మార్పు తేదీ నుండి 30 రోజులలోపు అప్‌డేట్ చేయబడిన డాక్యుమెంట్లను అందించడానికి నేను కట్టుబడి ఉంటాను.
4. ఒకవేళ నా కేవైసీ వివరాలు ముందుగా అందుబాటులో ఉన్నట్లయితే, ప్రస్తుత దరఖాస్తులో ఈ-కేవైసీ ప్రకారం అప్‌డేట్ చేయబడతాయని కూడా నేను అంగీకరిస్తున్నాను మరియు అధికారం ఇస్తున్నాను.
5. 5. నా రుణ స్థితి, ఖాతా కార్యాచరణ, సర్వీస్ కాల్స్ (సేకరణలు, సలహాలు మరియు విద్యా/సమాచార సందేశాలతో సహా), రెగ్యులేటరీ అప్ డేట్ లు అలాగే నా/మా రిజిస్టర్డ్ మొబైల్/ఫోన్ నెంబరుపై బ్యాంకు పంపే/చేసే ఉత్పత్తి వినియోగ సందేశాలు/కాల్ లను స్వీకరించడానికి నేను అంగీకరిస్తున్నాను
6. దిగువ కనబరచిన సంతకాన్ని కలిగి ఉన్న సాధనాలు మరియు సూచనలను గౌరవించమని చేసిన నా అభ్యర్థన కారణంగా బ్యాంక్ భరించిన లేదా అనుభవించిన మరియు బ్యాంక్ పై చేయబడిన ఏవైనా క్లెయిములు, దావాలు, ప్రొసీడింగులు మరియు చర్యలకు సంబంధించి ఆర్‌బిఎల్ బ్యాంక్ మరియు దాని అధికారులు మరియు డైరెక్టర్లను ఎటువంటి నష్టం, డ్యామేజ్, వ్యయాలు మరియు ఛార్జీలు మరియు ఎటువంటి నష్టపరిహారం లేకుండా మరియు హానిరహితంగా ఉంచడానికి నేను ఇందుమూలంగా అంగీకరిస్తూ మరియు స్వీకరిస్తున్నాను.
7. ఈ షరతులు మరియు నిబంధనలు లోన్ బట్వాడా జరిగిన తేదీ నుండి అమలులోకి వస్తాయి మరియు గ్రూప్/కేంద్రంలోని ఋణగ్రహీతలు అందరూ మొత్తం లోన్‌ను తిరిగి చెల్లించే వరకు లేదా బ్యాంక్ అంతకు ముందే రద్దు చేస్తే తప్ప అమలులో ఉంటాయి.
8. దరఖాస్తు ఫారములో కనబరచియున్న విధంగా మరియు ఆర్‌బిఎల్ బ్యాంకుచే మంజూరు చేయబడిన ఉద్దేశ్యం కోసం మాత్రమే లోన్ ఉపయోగించుకోబడుతుంది. ఋణగ్రహీత లోన్ ని ఏదైనా ఊహాజనిత/సంఘ వ్యతిరేక/నిషేధిత ఉద్దేశ్యం కోసం లేదా లోన్ దరఖాస్తులో పేర్కొన్నట్లుగా కాకుండా ఇతర ఉద్దేశ్యం కోసం ఉపయోగించకూడదు.

9. రుణగ్రహీత యొక్క అన్ని బకాయిలను రుణగ్రహీత తిరిగి చెల్లించే వరకు షెడ్యూల్ Iలో పేర్కొన్న విధంగా రుణగ్రహీత బ్యాంకుకు చెల్లించాల్సిన రుణంపై వడ్డీ మరియు ఇతర మొత్తాలను సంవత్సరానికి చెల్లించడానికి రుణగ్రహీత బ్యాంకుతో ఒప్పందాలు కుదుర్చుకుంటారు. రుణం యొక్క మొదటి పంపిణీ తేదీ నుండి రుణంపై వడ్డీ రావడం ప్రారంభమవుతుంది.

10. మొదటి వాయిదా కంతు చెల్లింపు తేదీ మరియు/లేదా అదనపు వడ్డీ లేదా ఏదైనా ఇతర సర్దుబాటు, ఏదైనా ఉంటే, అది బట్వాడా జరిగిన తేదీపై ఆధారపడి వ్యత్యాసంగా ఉండవచ్చు.

11. వ్యయాలు, ఛార్జీలు, ఖర్చులు, జప్తు ఛార్జీలు(ఏవైనా ఉంటే)పై ఏదైనా వడ్డీతో సహా అన్ని వడ్డీలు మరియు ఇతర ఛార్జీలు అన్నీ రోజు రోజుకూ కూడగట్టబడతాయి మరియు 365 (మూడు వందల అరవై ఐదు) రోజుల సంవత్సరం మరియు వాస్తవంగా గడచిపోయిన రోజుల సంఖ్య ఆధారంగా గణించబడతాయి.

12. ప్రస్తుత రేటు ప్రకారం వర్తించే పన్నులు మరియు ఇతర ప్రభుత్వ పన్నులు, లెవీలు మొదలైనవి ఈ ఛార్జీలకు మించి వసూలు చేయబడతాయి. పైన పేర్కొన్న రేట్లు, ఫీజులు, ఛార్జీలు మొదలైనవి కాలానుగుణంగా మార్పులు/ సవరణలకు లోబడి ఉంటాయి. తాజా ఛార్జీల కొరకు, దయచేసి www.rblbank.com వెబ్ సైట్ ని సందర్శించండి లేదా RBL బ్యాంక్ ప్రతినిధిని సంప్రదించండి.

13. లోన్ ని సకాలంలో చెల్లించడం మరియు లోన్ యొక్క షరతులు మరియు నిబంధనలకు కట్టుబడి ఉండటం ఋుణగ్రహీత యొక్క బాధ్యత అయి ఉంటుంది. సకాలములో చెల్లింపు అనేది లోన్ యొక్క మాధుర్యం.

14. లోన్ యొక్క ముందస్తు చెల్లింపును ఋుణగ్రహీత ఎటువంటి ఛార్జీలు లేకుండానే చేయవచ్చు.

15. ఇప్పటికే ఉన్న లోన్‌లు, తిరిగిచెల్లింపు చరిత్ర, లేదా లోన్ తిరిగి చెల్లించుటలో ఋుణగ్రహీత యొక్క ఏదైనా వైఫల్యముతో సహా లోన్ కి సంబంధించిన మొత్తం సమాచారాన్ని బ్యాంకు, బ్యాంకు యొక్క గ్రూప్ కంపెనీలు, ఇతర బ్యాంకులు, క్రెడిట్ బ్యూరోలు, సేవా ప్రదాతలు, చట్టబద్ధమైన మరియు నియంత్రణ అధికారులతో పంచుకోవచ్చునని నేను/మేము అంగీకరిస్తున్నాము. సిబిల్ లేదా అందుకు అధికారము ఇవ్వబడిన మరేదైనా ఇతర ఏజెన్సీ సదరు సమాచారమును మరియు బ్యాంకుచే వెల్లడి చేయబడిన డేటాను వారికి తగినదని భావించబడిన రీతిలో ఉపయోగించవచ్చు/ ప్రక్రియ జరుపవచ్చు. సిబిల్ లేదా అందుకు అధికారము ఇవ్వబడిన మరేదైనా ఇతర ఏజెన్సీ, ప్రక్రియ చేయబడిన సమాచారము, డేటా లేదా వారిచే తయారు చేయబడిన ఉత్పత్తులను బ్యాంకులు, ఆర్థిక సంస్థలు ("ఎఫ్ఐలు") లేదా ఈ విషయంగా భారతీయ రిజర్వు బ్యాంకుచే ఈ పేర్కొనబడినట్టి ఇతర ఋుణ సంస్థలు లేదా రిజిస్టర్ చేసుకోబడిన వాడుకదారుల పరిగణన కొరకు పొందుపరచవచ్చు.

16. నేను ఎటువంటి చట్టపరమైన లేదా చట్టపరమైన బలహీనతలతో బాధపడను, మరియు నేను ఒక బైండింగ్ ఒప్పందాన్ని కుదుర్చుకోగల సామర్థ్యాన్ని కలిగి ఉన్నాను.

17. నాపై ఏ విధమైన దివాలా/మూసివేత/రద్దు ఉత్తర్వులు లేదా ఏవైనా క్రిమినల్ చర్యలు ప్రారంభించబడలేదనీ మరియు/లేదా నాపై ఏవీ పెండింగులో లేవనీ మరియు మేము ఏ న్యాయస్థానముచే ఎప్పుడూ దివాలా తీసినట్లుగా న్యాయనిర్ణయం చేయబడలేదనీ లేదా నా ఆస్తులకు ఇతర అధికార యంత్రాంగం లేదా స్వీకర్త, పాలకులు, ధర్మకర్త లేదా అటువంటి వారు నియమించబడలేదనీ నేను నిర్ధారిస్తున్నాను.

18. జాయింట్ లయబిలిటీ గ్రూపు యొక్క సభ్యులు ఏ తీరులోనైనా సరే ఒకరికొకరు బంధుత్వాన్ని కలిగి ఉండరు.

19. దరఖాస్తు ఫారములో ఇవ్వబడిన మొబైల్ నంబర్ నాకు/మా కుటుంబ సభ్యులకు చెందినది మరియు నాచే ఇవ్వబడి ఉన్న అట్టి మొబైల్ నంబరుపై పాస్‌వర్డ్‌లు మరియు పిన్‌లను అందుకోవడంలో ఉన్న ముప్పును నేను గుర్తించి మరియు అర్థం చేసుకున్నాను.

20. బ్యాంకు సముచితమైనదిగా భావించే విధంగా ఋుణగ్రహీత యొక్క పరపతి యోగ్యత పట్ల అటువంటి స్వభావం యొక్క విచారణలు చేయడానికి లేదా చేయించడానికి బ్యాంకుకు అర్హత కల్పించబడి ఉంటుంది. ఋుణగ్రహీత యొక్క పరపతి యోగ్యతను నిరూపించడానికి అవసరమైన విధంగా ఋుణగ్రహీత నుండి అటువంటి ఆధారాలను కోరడానికి తదుపరిగా బ్యాంకుకు అర్హత కల్పించబడి ఉంటుంది.

21. బ్యాంక్, తన స్వంత మరియు సంపూర్ణ విచక్షణ మేరకు, మీకు మంజూరు చేయబడిన లేదా మంజూరు చేయబడే లోన్ యొక్క పరిమితిని నవీకరించవచ్చు/పెంచవచ్చు. ఇందులో నిర్దేశించబడి మరియు ఎప్పటికప్పుడు సమయానుగుణంగా నిర్దేశించబడే ఏవైనా షరతులు మరియు నిబంధనలకు సమ్మతి వహించని/ఉల్లంఘించిన సందర్భంలో, మరియు బ్యాంకుకు సమర్పించిన సంబంధిత పత్రాలు లేదా ఏదైనా సమాచారం/వివరాలు కూడా సరిగ్గా లేవని కనుగొనబడినచో, లేదా ఏదైనా అభివృద్ధి లేదా పరిస్థితుల విషయంలో బ్యాంక్ అభిప్రాయం ప్రకారం ఋుణ సదుపాయం కొనసాగుదల లేదా బట్వాడా వల్ల తన ప్రయోజనం దెబ్బ తింటుందని /పక్షపాతంగా ప్రభావితమయ్యే అవకాశముందని భావించబడిన పక్షములో, బ్యాంకు ఎటువంటి నోటీసు ఇవ్వకుండా అట్టి సదుపాయం కొనసాగుదలను నిలిపివేయడానికి మరియు ఏదైనా చెల్లింపును నిలిపివేయడానికి హక్కును కలిగి ఉంటుంది. బ్యాంక్ యొక్క నిర్ణయం అంతిమమైనది మరియు ఋుణగ్రహీత అందుకు కట్టుబడి ఉండాల్సి ఉంటుంది.

22. బ్యాంకు యొక్క ముందస్తు లిఖితపూర్వక అనుమతితో తప్ప రుణగ్రహీత తన హక్కులు, విధులు లేదా బాధ్యతల్లో దేనినైనా కేటాయించడానికి లేదా బదిలీ చేయడానికి అర్హత కలిగి ఉండడు. ఈ మంజూరు లేఖలు/సదుపాయాన్ని పూర్తిగా లేదా పాక్షికంగా విక్రయించడానికి, కేటాయించడానికి లేదా బదిలీ చేయడానికి లేదా మరేదైనా విధంగా విక్రయించడానికి, కేటాయించడానికి లేదా బదిలీ చేయడానికి బ్యాంకుకు పూర్తి అధికారం మరియు అధికారం ఉంటుందని రుణగ్రహీత స్పష్టంగా గుర్తిస్తాడు మరియు అంగీకరిస్తాడు, మరియు అటువంటి విధంగా మరియు బ్యాంకు నిర్ణయించగల నిబంధనల ప్రకారం, (కొనుగోలుదారుడి తరఫున రుణగ్రహీతపై చర్య తీసుకోవడానికి దాని అధికారాన్ని నిలుపుకునే హక్కును బ్యాంకుకు రిజర్వ్ చేయడంతో సహా), అసైన్డ్ లేదా ట్రాన్స్ ఫర్దారు) మరియు రుణగ్రహీతకు

సంబంధించిన ఏదైనా లేదా అన్ని బకాయి బకాయిలు రుణగ్రహీతకు తదుపరి రిఫరెన్స్ లేదా సమాచారం లేకుండా బ్యాంకు యొక్క ఎంపిక చేసిన ఏదైనా మూడవ పక్షానికి ఇవ్వబడతాయి. అటువంటి ఏదైనా చర్య మరియు అటువంటి ఏదైనా అమ్మకం, నియామకం లేదా బదిలీ రుణగ్రహీత అటువంటి మూడవ పక్షాన్ని ప్రత్యేకంగా లేదా బ్యాంకుతో ఉమ్మడి రుణదాతగా అంగీకరించడానికి బంధిస్తుంది. హక్కుల అమ్మకం, నియామకం లేదా బదిలీ లేదా అమలు మరియు బకాయి మరియు బకాయిల రికవరీ కారణంగా దీనికి సంబంధించి ఏదైనా ఖర్చు రుణగ్రహీత ఖాతాకు ఉంటుంది.

23. బ్యాంకు మరియు/లేదా దాని ప్రతినిధులు పరస్పరం అంగీకరించబడిన స్థలములో జరిపే సమావేశాలు/శిబిరాలకు ఋణగ్రహీతలు హాజరు కావాల్సి ఉంటుంది. ఋణగ్రహీత వరుసగా రెండు లేదా అంతకంటే ఎక్కువ సందర్భాలలో అట్టి సమావేశానికి హాజరు కావడంలో విఫలమైన సందర్భంలో, బ్యాంక్ మరియు/లేదా దాని ప్రతినిధులు ఋణగ్రహీత యొక్క నివాసం/పని ప్రదేశాన్ని సందర్శించి, ఋణగ్రహీత బ్యాంకుకు చెల్లించాల్సిన మరియు బకాయీ పడియున్న బకాయి మొత్తాలన్నింటినీ వసూలు చేసుకోవచ్చు.

24. ఇందులో కనబరచియున్న విధంగా బ్యాంకు తన వెబ్‌సైట్ (www.rblbank.com) పై ప్రదర్శించడం ద్వారా లేదా స్థానిక వార్తాపత్రికలలో లేదా బ్యాంక్ సరిపోతుందని భావించే ఇతర కమ్యూనికేషన్ విధానం ద్వారా లేదా బ్యాంక్ సముచితమని భావించే ఇతర కమ్యూనికేషన్ విధానం ద్వారా ఋణగ్రహీతకు అట్టి మార్పులను తెలియజేయడం ద్వారా బ్యాంక్ ఏ సమయంలోనైనా మరియు ఎప్పటికప్పుడు వడ్డీ రేటు, మరియు/లేదా వడ్డీ రేటును వసూలు చేసే కాలవ్యవధి మొదలైన వాటిని మార్చడానికి అర్హత కలిగి ఉంటుందని మరియు అప్పటి నుండి మారిన రేటు/ లోన్ పత్రాలలో భాగంగా ఉన్న అదే రేటుతో వడ్డీని వసూలు చేయడానికి అర్హత కలిగి ఉంటుందనీ ఋణగ్రహీత అంగీకరిస్తున్నారు. లోన్‌లపై వసూలు చేయబడుతూ ఉన్న వడ్డీ రేట్లకు సంబంధించి, బ్యాంకు, ఎప్పటికప్పుడు సమయానుగతంగా భారతీయ రిజర్వు బ్యాంకుచే జారీ చేయబడే బృహత్ నిర్దేశముతో సమ్మతి వహిస్తూ ఉంటుంది.

25. బ్యాంకుచే నిర్ణయించబడిన విధంగా బీమా పాలసీని సరెండర్ చేస్తున్న సందర్భంలో, కొత్త లోన్ ఖాతాలో పాక్షిక ముందస్తు చెల్లింపుకు సరెండర్ విలువను వర్తింపజేయడానికి నేను/మేము బ్యాంకుకు అధికారం ఇస్తున్నాను/ము.

26. వైఫల్యం చెందిన సందర్భంలో, ఋణగ్రహీతలలో ఎవరైనా ఒకరు చెల్లించనప్పుడు ఇతర గ్రూప్ / కేంద్రం సభ్యుల నుండి వసూలు చేసుకునే హక్కును ఆర్‌బిఎల్ బ్యాంక్ కలిగి ఉంటుంది.

27. ఈ క్రింది సంఘటనలలో ఏదైనా సంఘటన జరగడం ఈ నియమనిబంధనల కింద 'డిఫాల్ట్ ఈవెంట్'గా పరిగణించబడుతుంది:
    a. ఋణగ్రహీతలు ఈ జెఎల్‌జి సదుపాయం క్రింద ఇందులో నిర్దేశించిన సమయంలో మరియు ఇందులో నిర్దిష్టంగా పేర్కొన్న తీరులో లేదా దీని ప్రకారం వ్రాసుకోబడి ఉన్న ఏదైనా పత్రం యొక్క నిబంధనలకు అనుగుణంగా అసలుకు గానీ లేదా వడ్డీకి గానీ లేదా ఇతరత్రా బాకీ పడి ఉన్న మొత్తాన్ని చెల్లించడంలో విఫలమైతే;
    b. ఈ JLG సదుపాయం కింద ఏదైనా ఇతర ఒడంబడికలు, షరతులు లేదా ఒప్పందాల పనితీరులో రుణగ్రహీతలు డిఫాల్ట్ అయితే లేదా రుణగ్రహీత మరియు బ్యాంకు మధ్య ఏదైనా ఇతర ఒప్పందం
    c. c. రుణం కొరకు బ్యాంకుకు ఇచ్చిన రుణ దరఖాస్తులో లేదా ఏదైనా ప్రాతినిధ్యంలో రుణగ్రహీత ద్వారా ఇవ్వబడ్డ ఏదైనా సమాచారం తప్పుదోవ పట్టించేదిగా లేదా తప్పుగా ఉన్నట్లు కనుగొనబడినట్లయితే లేదా ఏదైనా భౌతిక వాస్తవం/సమాచారం అణచివేయబడితే లేదా దాచబడితే
    d. ఒకవేళ ఋణగ్రహీత ఆర్థిక ఇబ్బందుల నేపథ్యంలో లేదా ఏదైనా డిఫాల్ట్ గురించి ఆలోచించి సాధారణంగా తన రుణాలను చెల్లించలేకపోతే లేదా ప్రయోజనం కోసం సాధారణ అప్పగింత లేదా దాని ఋణదాతలతో ఒక సమ్మిళితమై ఏదైనా బకాయీ ఉన్నప్పుడు నష్టబాధ్యత చెల్లించమని ఆదేశించినట్లయితే మరియు అట్టి నష్టబాధ్యతను చెల్లించకపోతే (సందేహాన్ని నివారించడం కోసం ఈ ఉప-నిబంధనలో ఏదైనా ఋణభారానికి సంబంధించి వివాదాస్పదమైన ఏదైనా ప్రస్తావన చేరి ఉండకుండా మరియు దానికి సంబంధించి అట్టి ఋణభారాన్ని చెల్లించడానికి ఋణగ్రహీతపై ఎటువంటి కోర్టు ఉత్తర్వులు లేకుండుట);
    e. ఋణగ్రహీతచే ఇవ్వబడిన ఏదైనా గ్యారంటీ లేదా నష్టపరిహారం చెల్లించాల్సిన సమయానికి గౌరవించబడక మరియు అది ఋణగ్రహీతపై పడినప్పుడు;
    f. బ్యాంకుచే అవసరమైనట్టి సమాచారము/డాక్యుమెంట్లను పొందుపరచడంలో ఋణగ్రహీత గనక విఫలమైతే.
    g. ఒకవేళ ఋణగ్రహీత ఈ తేదీ నాటికి చేపట్టిన వ్యాపారాన్ని కొనసాగించడం నిలిపివేస్తే లేదా నిలిపివేస్తానని బెదిరిస్తే;
    h. ఋణగ్రహీత ఏదైనా చర్య తీసుకున్నట్లయితే లేదా ఏవైనా చట్టపరమైన చర్యలు ప్రారంభించబడితే లేదా ఇందుకోసం ఇతర చర్యలు తీసుకోబడితే (i) ఋణగ్రహీత దివాలా తీసినట్లుగా లేదా దివాలా తీయబడేలా న్యాయనిర్ణయం చేయబడితే లేదా (ii) ఋణగ్రహీత యొక్క ఒక లిక్విడేటర్, పాలనాధికారి, ధర్మకర్త లేదా స్వీకర్త లేదా అలాంటి అధికారిని నియామకం లేదా దాని ఒడంబడిక, ఆస్తులు మరియు స్థిరాస్తులు సంపూర్ణంగా లేదా ఏదైనా భాగం కోసం;
    i. ఒకవేళ ఋణగ్రహీత గనక ఈ లోన్‌ను తిరస్కరించినట్లయితే లేదా ఈ లోన్‌ను తిరస్కరించాలనే ఉద్దేశ్యాన్ని రుజువు చేసే ఏదైనా చర్య లేదా పనిని చేస్తే లేదా అలా చేయడానికి కారణమైతే;
    j. బ్యాంక్ అభిప్రాయంలో బ్యాంక్ ప్రయోజనాలకు లేదా బ్యాంక్ యొక్క సంపూర్ణ అభిప్రాయానికి విఘాతం కలిగించే అవకాశం ఉన్న ఏదైనా సంఘటన జరిగి, ఋణగ్రహీత యొక్క ఆర్థిక స్థితిని వస్తురూపేణా ప్రభావితం చేసే లేదా ఈ లోన్ క్రింద వారి యొక్క అన్ని

లేదా ఏవైనా కర్తవ్యబాధ్యతలను నిర్వర్తించే సామర్థ్యాన్ని మరియు ఈ జెఎల్‌జి యొక్క ఏదైనా నిబంధనలకు సమ్మతి వహింపును ప్రభావితం చేసే అవకాశం ఏర్పడినట్లయితే.

k. ఒకవేళ ఋణగ్రహీత గనక లోన్ లేదా దానిలోని ఏదైనా భాగాన్ని లోన్ మంజూరు చేయబడిన ఉద్దేశ్యానికి కాకుండా ఇతరత్రా ఉద్దేశ్యం కోసం దుర్వినియోగం చేసినట్లయితే.

l. ఏదైనా సమ్మతి, అధీకరణ, ఆమోదం లేదా దాని లైసెన్స్ లేదా దానితో రిజిస్ట్రేషన్ లేదా ప్రభుత్వ లేదా పబ్లిక్ రిజిస్ట్రేషన్‌కు డిక్లరేషన్ తో లేదా ప్రభుత్వ లేదా పబ్లిక్ సంస్థలతో డిక్లరేషన్ తో, ఋణగ్రహీతచే అమలు, అందజేత, చెల్లుబాటు, అమలు చేయగల స్థితి లేదా ఈ జెఎల్‌జి అప్పుకు నిరూపణగా ఆమోదయోగ్యత, లేదా ఋణగ్రహీతచే తన కర్తవ్య బాధ్యతల పనితీరు బ్యాంకుకు ఆమోదయోగ్యం కాని రీతిలో ఇందులో సవరించబడి ఉంటే లేదా మంజూరు చేయబడకుంటే లేదా రద్దు చేయబడకుంటే లేదా నిలిపివేయబడి ఉంటే లేదా గడువు ముగిసి ఉంటే.

28. ఒకవేళ ఇందులో పైన పేర్కొనబడిన వాటిలో ఒకటి లేదా అంతకంటే ఎక్కువ సంఘటనలు జరిగి ఉంటే, ఋణగ్రహీతకు వ్రాతపూర్వక నోటీసు ద్వారా బ్యాంక్ ఈ జెఎల్‌జి అప్పు క్రింద లేదా దాని విషయంగా ఋణగ్రహీత చెల్లించాల్సిన అసలు మరియు కూడగట్టబడిన మొత్తం లోన్ ని చెల్లించాల్సిందిగా మరియు /లేదా ఏదైనా ఇతర ఒప్పందం/ లు, పత్రాలు, ఋణగ్రహీత మరియు బ్యాంకు మధ్య నెలకొని ఉన్న అన్ని ఇతర ఛార్జీలు మరియు అదేవిధంగా బకాయిలు అన్నింటినీ చెల్లించవలసిందిగా ప్రకటించవచ్చు మరియు అట్టి ప్రకటన పైన అవే బకాయీలుగా మారతాయి మరియు ఏది ఎలా ఉన్నప్పటికిన్నీ అవి అమలు చేయదగినవిగా మరియు వెంటనే చెల్లించబడదగినవిగా అవుతాయి.

29. ఋణగ్రహీత నుండి ఏవైనా ఇతర ఛార్జీలు లేదా చేయబడిన వ్యయాలు లేదా లోన్ కి సంబంధించి బ్యాంక్ అనుభవించిన క్లెయిములను తిరిగి రాబట్టుకోవడానికి కూడా బ్యాంకు అర్హత కలిగి ఉంటుంది,

30. ఋణగ్రహీత, బ్యాంక్ యొక్క ఏ ఇతర హక్కుకు పక్షపాతం లేకుండా, లోన్ కి సంబంధించి ఒక వైఫల్యం ఘటన లేదా ఇతరత్రా ఘటన జరిగిన పర్యవసానంగా బ్యాంకుకు సంభవించిన, లేదా భరించినట్లుగా బ్యాంకు ధృవీకరించే ఏవైనా నష్టాలు, ఖర్చులు, ఛార్జీలు లేదా వ్యయాలను భరించి వాటిపై నష్టపరిహారం చెల్లిస్తారు మరియు బ్యాంకు చెల్లించి ఉంటే దానిని తిరిగి చెల్లిస్తారు.

31. ఋణగ్రహీత తన వ్యాపారం లేదా లాభంపై గణనీయమైన ప్రభావాన్ని చూపే అవకాశం ఉన్న ఏదైనా సంఘటన గురించి బ్యాంకుకు తెలియజేస్తూ ఉంటారు. ఒకవేళ, ఉదాహరణకు, నెలవారీ ఆదాయం గనక బ్యాంకుకు సూచించిన దానికంటే గణనీయంగా తక్కువగా ఉన్నట్లయితే, ఋణగ్రహీత తదనుగుణంగా వివరణలు మరియు తీసుకోవలసిన ప్రతిపాదిత పరిష్కార చర్యలతో బ్యాంక్‌కు తెలియజేస్తారు.

32. ఋణగ్రహీత, ఆదాయపు పన్ను మరియు భారత ప్రభుత్వానికి లేదా ఏదైనా రాష్ట్ర ప్రభుత్వానికి లేదా ఏదైనా స్థానిక ప్రాధికార సంస్థకు చెల్లించాల్సిన ఇతర పన్నులు మరియు రాబడులు వంటి అన్ని పబ్లిక్- డిమాండ్లన్నింటినీ చెల్లించారు మరియు ప్రస్తుతం అట్టి పన్నుల బకాయిలు మరియు రాబడులు లేవు మరియు నిల్వబాకీలు లేవు.

33. ఖాతా తెరవడం కోసం బయోమెట్రిక్ అధీకరణను అమలు చేయడానికి నేను/మేము అంగీకరిస్తున్నాము మరియు దానినే మంజూరు లేఖ యొక్క అంగీకారానికి సంబంధించిన రసీదుగా పరిగణించడం జరుగుతుంది మరియు తదనుగుణంగా మంజూరు లేఖలో ఇ-అధీకరణ తేదీ మరియు సమయ ముద్ర సంగ్రహించబడుతుంది.

34. మీచే చెల్లించబడవలసియున్న కంతు మొత్తం లోన్ కార్డు పైన కనబరచబడి ఉంది.

35. లోన్ కి చెందిన లేదా దానికి సంబంధించి ఏదైనా ప్రభుత్వం లేదా ఇతర ప్రాధికారం ద్వారా కాలానుగుణంగా ఎప్పటికప్పుడు చట్టం యొక్క మంజూరుతో విధించబడే అన్ని రకాల రుసుములు, సుంకాలు మరియు పన్నులు (వడ్డీ, స్టాంప్ డ్యూటీ మరియు ఇతర పన్నులు ఏవైనా ఉంటే వాటితో సహా) అన్నింటినీ ఋణగ్రహీత భరిస్తారు. స్టాంప్ డ్యూటీ, బీమా ప్రీమియములు, వసూలు/రాబట్టుకొను ఛార్జీలు, లాయర్ల రుసుము మరియు ఇతర ఛార్జీలు వంటి లోన్ కు సంబంధించి ఉత్పన్నమయ్యే ఆకస్మిక ఖర్చులు ఏవైనా ఉంటే వాటిని ఋణగ్రహీత భరిస్తారు.

36. లోన్ యొక్క కాలవ్యవధిలో ఏ సమయంలోనైనా, ఋణగ్రహీతకు ఎటువంటి ముందస్తు సమాచారం లేకుండా, బ్యాంక్ తన స్వంత విచక్షణ మేరకు, లోన్ ని రద్దు చేయవచ్చు మరియు ఏదైనా బట్వాడాను నిలిపిఉంచుకోవచ్చు/ఆపివేయవచ్చు. ఋణగ్రహీతకు వ్రాతపూర్వక నోటీసు ద్వారా మరియు లోన్ షరతుల క్రింద అందుబాటులో ఉన్న హక్కులు మరియు నివారణలకు ఎటువంటి భంగం కలగకుండా, సదుపాయానికి సంబంధించి ఋణగ్రహీత యొక్క బకాయిలన్నింటినీ చెల్లించమని ఋణగ్రహీతను కోరవచ్చు మరియు/లేదా తన సెట్-ఆఫ్ హక్కును చెలాయించవచ్చు. ఋణగ్రహీతచే బకాయీలన్నీ పూర్తిగా తిరిగి చెల్లించబడే వరకూ ఇందులో ప్రత్యేకంగా పొందుపరచబడిన మ్యూటాటిస్ మ్యుటాండిస్ ప్రకారం షరతులు మరియు నిబంధనల యొక్క అన్ని నియమాలు పూర్తిగా అమలులో మరియు ప్రభావంలో కొనసాగుతాయి.

37. భారతీయ చట్టాలు మరియు బ్యాంక్ లోన్ ఖాతాను నిర్వహిస్తున్న నగరం లోని న్యాయస్థానాలకు అనుగుణంగా మరియు/లేదా లోన్ బట్వాడా చేయబడిన చోట ప్రత్యేక అధికార పరిధి ఉంటే దాని ప్రకారం లోన్ శాసించబడుతుంది. పైన ఏది ఎలా చెప్పబడినప్పటికిన్నీ, వాటితో పాటుగా, ఏదైనా ఇతర కోర్టు, ఫోరమ్ లేదా ఏదైనా ఇతర నగరంలోని ట్రిబ్యునల్‌లో తగు చర్యలను ప్రారంభించే/దాఖలు చేసే హక్కును బ్యాంక్ కలిగి ఉంటుంది, ఈ విషయంపై అది అధికార పరిధిని కూడా కలిగి ఉండవచ్చు మరియు ఋణగ్రహీత ఇందుమూలంగా బ్యాంక్ యొక్క ఈ హక్కు పట్ల సమ్మతి వహిస్తారు.

38. దీని క్రింద ఏదైనా నోటీసు, డిమాండ్, స్టేట్‌మెంట్ లేదా కమ్యూనికేషన్ (ఏదైనా వ్రాతపూర్వకంగా లేదా ఎలక్ట్రానిక్ రూపంలోనైనా) బ్యాంక్ యొక్క అధికారులచే సంతకం చేయబడుతుంది మరియు భౌతికంగా లేదా ఎలక్ట్రానిక్‌గా అందజేయబడుతుంది మరియు అందజేయబడిన తేదీ నుండి లేదా ఋణగ్రహీత చివరిగా తెలిపిన చిరునామాలో బట్వాడా చేయడానికి ప్రయత్నించిన తేదీ నుండి అమలులోకి వస్తుంది.
39. అంతే కాకుండా, బీమాను పొందడానికి నేను చేసుకున్న ఎంపిక నా స్వంత ప్రయోజనం కోసమేనని మరియు సదుపాయాన్ని మంజూరు చేయడానికి ముందస్తు షరతుగా బీమా పాలసీని పొందడానికి బ్యాంక్ ఎలాంటి బలవంతం, ఒత్తిడి లేదా అనవసరమైన పలుకుబడిని చూపలేదని నేను ఇందుమూలంగా నిర్ధారిస్తున్నాను మరియు తెలియజేస్తున్నాను. మరణం వంటి ఊహించని పరిస్థితుల సందర్భములో, బీమా క్లెయిం పరిష్కరణ మొత్తము (వర్తించునట్లుగా) బ్యాంకుచే నేరుగా లోన్ ఖాతాకు జమ చేయబడుతుంది. లోన్ సర్దుబాటు అనంతరం ఏమైనా నిల్వ మొత్తం మిగిలి ఉంటే అది దరఖాస్తుదారు యొక్క నామినీ/లకు చెల్లించబడుతుంది. ఒకవేళ మీరు బీమా కొరకు ఎంచుకొని ఉంటే, SMS బిట్లీ లింక్ ద్వారా బీమా సర్టిఫికెట్ పంపించబడుతుందని దయచేసి గమనించండి.
40. గ్రూప్ జీవన్ సురక్ష పాలసీ యొక్క రిస్క్ ప్రారంభ తేదీ మరియు అమలు లోనికి వచ్చే తేదీ లోన్ బట్వాడా చేయబడిన తేదీ నుండి ఉంటుంది.
41. సదభ్యాసాల నియమావళుల కోసం దయచేసి చూడండి: https://www.rblbank.com/static-pages/fair-practice-code-in-regional-languages
42. **IRACP నియమాలపై తరచుగా అడిగే ప్రశ్నలు**

a. 'బకాయీలు' అనే పదం యొక్క అర్థం ఏమిటి?
'బకాయిలు' అనే పదానికి అర్థం ఏమిటంటే, ఋణ సదుపాయం యొక్క మంజూరు నిబంధనల ప్రకారం నిర్దేశించబడిన వ్యవధి లోపున లోన్ ఖాతాపై చెల్లించాల్సినవిగా విధించబడిన అసలు/వడ్డీ/ ఏవైనా ఛార్జీలు.

b. 'నిలిచిపోయిన బకాయీలు' అనే పదాల యొక్క అర్థం ఏమిటి?
'నిలిచిపోయిన బకాయీలు' అనే పదాలకు అర్థం ఏమిటంటే లోన్ ఖాతాపై చెల్లించాల్సినవిగా విధించబడిన అసలు/వడ్డీ/ ఏవైనా ఛార్జీలు, అయితే ఋణ సదుపాయం మంజూరు చేసిన నిబంధనల ప్రకారం నిర్ణీత వ్యవధిలో లేదా అంతకు ముందు చెల్లించబడనివి.

c. ఋణమిచ్చిన సంస్థతో లోన్ యొక్క సందర్భములో 'నిలిచిపోయిన బకాయీ' అంటే ఏమిటి?
ఏదైనా ఋణ సదుపాయం క్రింద అప్పు ఇచ్చిన సంస్థకు చెల్లించాల్సిన ఏదైనా మొత్తానికి అప్పు ఇచ్చిన సంస్థ నిర్ణయించిన గడువు తేదీలో లేదా అంతకు ముందు చెల్లించకపోతే అది 'నిలిచిపోయిన బకాయీ' అవుతుంది.

d. ఒత్తిడిలో ఉన్న ఖాతా అంటే ఏమిటి?
లోన్ పొందడానికి ముందు అంగీకరించినట్టి షరతులు మరియు నిబంధనల ప్రకారం ఋణగ్రహీతలు EMI/ వాయిదా/వడ్డీని కాలానుగతమైన అంతరాలలో చెల్లించాల్సి ఉంటుంది. అటువంటి EMI/ వాయిదాలు/వడ్డీ బకాయిలు అంగీకరించబడిన నిబంధనల ప్రకారం గడువు తేదీకి లేదా అంతకు ముందు చెల్లించబడని ఉదంతములో, అట్టి ఖాతాను 'ఒత్తిడిలో ఉన్న ఖాతా (స్ట్రెస్డ్ అకౌంట్)' అంటారు.

e. ప్రత్యేక ప్రస్తావన ఖాతా (స్పెషన్ మెన్షన్డ్ అకౌంట్) (ఎస్ఎంఏ) అంటే ఏమిటి?
బకాయిల చెల్లింపులో వైఫల్యానికి నిరూపణగా ఒత్తిడి లక్షణాలను చూపించే ఒక లోన్ ఖాతా 'ప్రత్యేక ప్రస్తావన ఖాతాలు (స్పెషన్ మెన్షన్డ్ అకౌంట్స్) (ఎస్ఎంఏ)' క్రింద వర్గీకరించబడుతుంది. అట్టి ఖాతాలను గనక 90 రోజుల లోపున క్రమబద్ధీకరణ చేయకపోతే, అవి నిరర్థక ఆస్తులు (ఎన్‌పిఏ)' గా వర్గీకరించబడతాయి.

f. ఎస్ఎంఏ ఎలా విభాగీకరించబడుతుంది?
ఎస్ఎంఏ ఈ క్రింద ఇవ్వబడిన ఉప-కేటగరీల క్రింద వర్గీకరించబడతాయి:

| ఎస్ఎంఏ/ఎన్‌పిఏ కేటగరీలు | వర్గీకరణ కొరకు ప్రాతిపదిక – అసలు లేదా వడ్డీ చెల్లింపు లేదా ఏదైనా ఇతర మొత్తము పూర్తిగా గానీ లేదా పాక్షికంగా గానీ బాకీ ఉన్నది. |
|---|---|
| ఎస్ఎంఏ-0 | 30 రోజుల వరకూ |
| ఎస్ఎంఏ-1 | 30 రోజులకు మించి మరియు 60 రోజుల వరకూ |
| ఎస్ఎంఏ-2 | 60 రోజులకు మించి మరియు 90 రోజుల వరకూ |
| ఎన్‌పిఏ | 90 రోజులకంటే ఎక్కువగా |

g. నిరర్థక ఆస్తులు అనేవి ఏవి?
ఋణ సదుపాయము/లలో దిగువ సూచించిన విధంగా ఒత్తిడి/ అపరాధం/కొరత రావడం గమనించినట్లయితే, అటువంటి ఋణగ్రహీత ఖాతాలు నిరర్థక ఆస్తులు (నాన్-పెర్ఫార్మింగ్ అసెట్స్) (ఎన్‌పిఏ)గా వర్గీకరించబడతాయి.
  i) ఒక అవధి లోన్ కి సంబంధించి వడ్డీ మరియు/లేదా అసలు మొత్తం యొక్క కంతు 90 రోజులకంటే ఎక్కువ వ్యవధిపాటు నిలిచిపోయి ఉండటం.

h. ఎస్ఎంఏ-0, ఎస్ఎంఏ-1, ఎస్ఎంఏ-2 మరియు ఎన్‌పిఏ గా ఒక లోన్ యొక్క వర్గీకరణకు ఉదాహరణలు:

i) ఈఎంఐ/ కంతులు చెల్లించాల్సియున్న ఖాతాలకు సంబంధించినవి:
ఉదాహరణ: ఒకవేళ ఒక లోన్ ఖాతా యొక్క గడువు తేదీ గనక 2022, మార్చి 31వ తేదీ అయి ఉండి మరియు పూర్తి బకాయిలు గనక ఋణమిచ్చిన సంస్థ ఈ తేదీ కొరకు రోజు-ముగింపు ప్రక్రియను నడిపే ముందుగా అందకపోతే, బకాయి గడువు తేదీ 2022, మార్చి 31వ తేదీ అయి ఉంటుంది మరియు ఆ ఖాతా 31.03.2022 వ తేదీన ఎస్ఎంఏ-0 గా వర్గీకరించబడుతుంది ఒకవేళ అది బకాయి పడి ఉన్నట్లుగానే కొనసాగితే, అప్పుడు నిరంతరంగా 30 రోజుల పాటు బకాయి పడిన ఖాతాగా కొనసాగి, 2022, ఏప్రిల్ 30 వ తేదీన రోజు ముగింపు ప్రక్రియను నడిపిన తర్వాత ఈ ఖాతా ఎస్ఎంఏ-1 గా ట్యాగ్ చేయబడుతుంది. తదనుగుణంగా, ఆ ఖాతాకు ఎస్ఎంఏ-1 యొక్క వర్గీకరణ తేదీ 2022, ఏప్రిల్ 30 అవుతుంది. అదే విధంగానే, ఖాతా గనక గడువు తీరకుండానే కొనసాగితే, అది మే 30, 2022న రోజు ముగింపు ప్రక్రియ జరపబడిన అనంతరం ఎస్ఎంఏ -2గా ట్యాగ్ చేయబడుతుంది మరియు తదుపరిగా కూడా గడువు మీరి కొనసాగితే, అది జూన్ 29, 2022న రోజు ముగింపు ప్రక్రియ జరపబడిన అనంతరం ఎన్పిఏ గా వర్గీకరించబడుతుంది.

i. ఋణమిచ్చే సంస్థలు ఎస్ఎంఏ లేదా ఎన్పిఏ గా ఖాతాల యొక్క వర్గీకరణను చేపట్టే కాలానుగత వ్యవధి అంతరము ఏది?
ఋణమిచ్చే సంస్థలు రోజు-ముగింపు ప్రక్రియ సందర్భంగా రోజువారీ ప్రాతిపదికన ఎస్ఎంఏ/ఎన్పిఏ గా ఖాతాల వర్గీకరణ ప్రక్రియను చేపడతాయి.

j. ఋణగ్రహీత యొక్క ఒక లోన్ ఎన్పిఏ గా మారినట్లయితే, అతని లోన్ ఖాతాలు అన్నియునూ ఎన్పిఏ గా వర్గీకరించబడతాయా?
అవును, ఎన్పిఏ గా వర్గీకరణ అనేది ఋణగ్రహీత వారీగా ఉంటుంది కానీ ఖాతా వారీగా కాదు. అందువల్ల ఋణగ్రహీత యొక్క ఒక లోన్ ఖాతా ఎన్పిఏ గా వర్గీకరించబడినట్లయితే, ఋణగ్రహీత యొక్క అన్ని ఇతర లోన్ ఖాతాలు కూడా ఎన్పిఏ గా వర్గీకరించబడతాయి.

k. ఆ రోజులలో చెల్లించిన/డిపాజిట్ చేయబడిన సొమ్ము ఎన్పిఏ మార్కింగ్ ప్రక్రియ సందర్భానిదిగా పరిగణించబడుతుందా?
ఆస్తి వర్గీకరణ ప్రక్రియను చేపట్టే సమయంలో అపరాధ గణన కోసం రోజు - ముగింపు ప్రక్రియకు ముందు అందుకోబడిన జమలు పరిగణించబడతాయి. తదనంతరము అందుకోబడిన జమ ఏదైనా సరే, అది ఆ మరుసటి రోజుకు అందుకోబడిన స్వీకారాలలో ఒకటిగా పరిగణించబడుతుంది.

l. ఎన్పిఏ గా వర్గీకరించబడిన తర్వాత ఋణగ్రహీత ఖాతాలు క్రమబద్ధమైన స్థితికి ఎలా ఉన్నతీకరించబడతాయి?
ఎన్పిఏ గా వర్గీకరించబడిన లోన్ ఖాతాలు, ఋణగ్రహీత యొక్క బకాయిలు కలిగి ఉన్న లోన్ ఖాతాలన్నింటినీ క్రమబద్ధీకరించడం మరియు లోన్ ఖాతా యొక్క సమీక్ష/పునరుద్ధరణ మరియు అప్పు తీసుకున్న ఖాతా యొక్క స్టాక్ ఇంకా బుక్ జమలకు సంబంధించిన సహా లోటుపాట్లను సరిదిద్దడం జరిగిన మీదట మాత్రమే ప్రామాణిక ఆస్తికి ఉన్నతీకరణ చేయబడతాయి.

m. ఒకవేళ ఖాతా గనక ఒత్తిడి/ఎన్పిఏ కి పడిపోయినట్లయితే, ఋణగ్రహీతపై పడే ప్రభావం ఏమిటి?
నిబంధనాయుత మార్గదర్శకాల ప్రకారం బ్యాంక్, ఒత్తిడి/డిఫాల్ట్/ ఎన్పిఏ ని ఎప్పటికప్పుడు సెంట్రల్ రిపోజిటరీ ఇన్ఫర్మేషన్ ఆఫ్ లార్జ్ క్రెడిట్ (సిఆర్ఐఎల్సి), క్రెడిట్ ఇన్ఫర్మేషన్ కంపెనీలు మొ.వాటికి నివేదించాల్సి ఉంటుంది, అది ఋణగ్రహీతల క్రెడిట్ చరిత్ర మరియు సహా పర్యవసానాలను ప్రభావితం చేస్తుంది.
(గమనిక: పైన పేర్కొనబడిన వినియోగదారు విద్య యొక్క విషయాంశము స్వాభావికంగా ప్రదర్శనాత్మకం మరియు ఆర్బిఐ చే అందించబడిన ఐఆర్ఏసిపి నియమాలు మరియు వర్గీకరణలు ఎప్పటికప్పుడు అమలులో నిలిచి ఉంటాయని గమనించాల్సి ఉంటుంది.)

**B. <u>సేవింగ్స్ అకౌంట్ (ఖాతా) కొరకు అదనపు షరతులు మరియు నిబంధనలు:</u>**

1. ఈ ఖాతా బ్యాంకుచే అందజేయబడే జీరో బ్యాలెన్స్ (పూర్తి కేవైసీ) సేవింగ్స్ ఖాతాగా ఉంటుంది.
2. ఈ ఖాతాలకు పాస్‌బుక్/చెక్కు పుస్తకం/డెబిట్/ఏటిఎం కార్డు/ ఇంటర్నెట్ బ్యాంకింగ్ మరియు మొబైల్ బ్యాంకింగ్ సౌకర్యం జారీ చేయబడదు/ వీలు కల్పించబడదు.
3. పేర్కొనబడిన ప్రక్రియ ప్రకారం ఖాతాదారు స్వయంగా విత్‌డ్రాయల్ స్లిప్ ఉపయోగించి నగదు తీసుకోవడానికి అనుమతించబడుతుంది. అటువంటి విత్‌డ్రాయల్స్ కొరకు పరిమితులు ఎప్పటికప్పుడు బ్యాంకుచే నిర్ణయించబడతాయి.
4. అభ్యర్థన మీద మరియు ఎటువంటి ఛార్జీలు లేకుండా ఖాతా యొక్క స్టేట్‌మెంట్ బ్యాంకుచే అందజేయబడుతుంది.
5. బ్యాంకుచే ఎప్పటికప్పుడు కాలానుగుణంగా ప్రకటించబడే రేట్లతో సేవింగ్స్ ఖాతా వడ్డీ రోజువారీ ముగింపు నిల్వపై మూడు నెలలకు ఒకసారి చెల్లించబడుతుంది. సేవింగ్స్ బ్యాంక్ వడ్డీ రేట్లలో ఏదైనా మార్పు గురించి బ్యాంకుచే తెలియజేయబడుతుంది.
6. తెరవబడిన నా సేవింగ్స్ ఖాతా ఆధార్ ఎనేబుల్ పేమెంట్ సిస్టమ్ (ఏఇపిఎస్) లావాదేవీల కోసం డిఫాల్ట్ సేవలకు వీలు కలిగిస్తుందని నేను/మేము అంగీకరిస్తున్నాను/ము. ఒకవేళ నేను ఈ సేవ నుండి వైదొలగాల్సిన అవసరం వస్తే, నేను బ్యాంకుకు అభ్యర్థనను సమర్పిస్తాను.
7. ఖాతాకు సంబంధించిన లేదా సంబంధిత స్టేట్‌మెంట్‌లు మరియు ఇతర అంశాలను సురక్షితంగా ఉంచడానికి మరియు గోప్యత కోసం కస్టమరు సంపూర్ణంగా బాధ్యులుగా ఉంటారు. ఈ వివరాలలో దేనినైనా ఖాతాదారు అనధికారిక సిబ్బందితో పంచుకున్నా లేదా

అనధికారిక లావాదేవీల కారణంగా ఖాతాదారు నిర్లక్ష్యం వల్ల అతను నష్టపోయిన సందర్భాలలో బ్యాంకుపై ఎటువంటి నష్టబాధ్యత ఉత్పన్నం కాబోదు.

8. స్వాభావికంగా వ్యాపార-యేతర / వాణిజ్య-యేతర లావాదేవీలను సుముఖం చేయడానికి మాత్రమే సేవింగ్స్ బ్యాంక్ ఖాతాను ఉపయోగించుకోవాల్సి ఉంటుంది. సందేహాస్పదంగా లేదా అవాంఛనీయమైనవిగా భావించబడేటటువంటి లావాదేవీలు లేదా అటువంటి లావాదేవీలు ఏవైనా జరిగిన సందర్భములో, బ్యాంకు తనకు సముచితమైన విధంగా వ్యవహరించే హక్కును కలిగి ఉంటుంది.
9. ఖాతా తెరవడం మరియు నిర్వహించుకోవడం మరియు సంబంధిత సేవలను పొందడం కోసం కస్టమరు, సూచించిన నిర్ణీత ఫారములో ఆర్‌బిఎల్ బ్యాంకుకు దరఖాస్తు చేసుకోవాల్సి ఉంటుంది. ఖాతా తెరవడం కోసం దరఖాస్తు చేసుకోవడం ద్వారా, కస్టమరు, అతను /ఆమె ఈ షరతులు మరియు నిబంధనలను అర్థం చేసుకుని మరియు స్వీకరించినట్లుగా తెలియజేస్తున్నారు.
10. ఈ క్రింది పరిస్థితులలో కస్టమర్ యొక్క ఖాతాను స్తంభింపజేయడానికి బ్యాంకుకు అధికారం ఉంటుంది: a. ఖాతాలో లావాదేవీలు కస్టమరుచే ప్రారంభించబడలేదని గనక బ్యాంక్ అనుమానించినట్లయితే. బి. ఖాతాదారు ఖాతా మనీ మ్యూల్‌గా లేదా అనధికారిక డబ్బు సమీకరణ మార్గముగా లేదా ఏదైనా చట్ట వ్యతిరేక కార్యకలాపానికి మార్గంగా దుర్వినియోగం చేయబడిందని గనక బ్యాంక్ అనుమానించిన పక్షములో. అప్పుడు కస్టమరు ఈ విషయంలో ముందస్తు నోటీసును అందుకోరు.
11. ప్రస్తుతం అమలులో ఉన్న భారతీయ రిజర్వ్ బ్యాంక్ ("ఆర్‌బిఐ") మార్గదర్శకాల మేరకు, కస్టమరుచే 24 నెలల కాలవ్యవధి పాటు ఎటువంటి వ్యవహారమునూ జరపనటువంటి ఏదైనా ఖాతా "నిద్రాణస్థితిలో ఉన్న ఖాతా"/"పని చేయని ఖాతా" గా విభాగీకరించబడుతుంది. ఒకసారి ఖాతా నిద్రాణస్థితి ఖాతాగా వర్గీకరించబడిందంటే, ఆ ఖాతాలో ఎటువంటి లావాదేవీలు అనుమతించబడవు మరియు కస్టమరు చెల్లుబాటు అయ్యే గుర్తింపు మరియు సంతకం రుజువుతో ఆర్‌బిఎల్ బ్యాంక్ బ్రాంచ్‌ను సందర్శించాల్సిన అవసరం ఉంటుంది. సమర్పించిన పత్రాలను విజయవంతంగా సరి చూసుకున్న మీదట, ఆ ఖాతా పని చేసేదిగా చేయబడుతుంది. నిద్రాణ స్థితిలో ఉన్న ఖాతాను క్రియాశీలం చేయడానికి ఎటువంటి ఛార్జీలు విధించబడవు.
12. బ్యాంక్ తన స్వంత విచక్షణ మేరకు కాలానుగుణంగా ఎప్పటికప్పుడు షరతులను (ఛార్జీలతో సహా) జోడించవచ్చు, మార్పుచేర్పులు చేయవచ్చు లేదా సవరించవచ్చునని కస్టమరు తెలియజేస్తున్నారు మరియు అంగీకరిస్తున్నారు మరియు అట్టి మార్పులు కస్టమరుకు తెలియజేయబడతాయి, అయితే వ్యక్తిగత కమ్యూనికేషన్ అతనికి పంపించబడదు. షరతులు మరియు నిబంధనలు బ్యాంక్ బ్రాంచీలలోనూ మరియు బ్యాంక్ యొక్క వెబ్‌సైట్ పైన అందుబాటులో ఉంటాయి. బ్యాంక్ తన వెబ్‌సైట్‌లో లేదా తన నోటీసు బోర్డులో లేదా బ్యాంకుచే నిర్ణయించబడినట్లుగా ఏదైనా ఇతర రూపములో కస్టమర్లకు వర్తించే సాధారణ స్వభావం యొక్క నోటీసులను ప్రచురించవచ్చు. అట్టి నోటీసులు ప్రతి కస్టమరుకూ వ్యక్తిగతంగా నోటీసులను అందజేసిన ప్రభావమునే కలిగి ఉంటాయి.
13. ఖాతా తెరవడం మరియు నిర్వహణ మరియు సేవలను పొందడం అనేది భారతీయ రిజర్వ్ బ్యాంకుచే ఎప్పటికప్పుడు ప్రవేశపెట్టబడిన లేదా సవరించబడిన నియమాలు మరియు నిబంధనలకు లోబడి ఉంటుందని కస్టమరు అంగీకరిస్తున్నారు. ఈ షరతులు మరియు నిబంధనలలోని ఏదైనా నిబంధన ఏదైనా వర్తించే చట్టాన్ని ఉల్లంఘించినట్లు నిర్ధారించబడిన సందర్భంలో లేదా ఏదైనా కారణం చేత సమర్థ అధికార పరిధి ఉన్న న్యాయస్థానం ఈ నిబంధనలలో ఏదైనా నిబంధనను లేదా దానిలోని భాగాన్ని అమలు చేయలేనిదిగా గుర్తించిన సందర్భంలో, ఆ నిబంధన ఒక్కటి ఈ నిబంధనల ఉద్దేశ్యాన్ని ప్రభావితం చేయడానికి మాత్రమే గరిష్టంగా అనుమతించబడుతుంది మరియు ఈ నిబంధనలలో మిగిలినవి అన్నీ యథాతథంగా పూర్తి అమలులో మరియు ప్రభావంతో కొనసాగుతాయి. ఈ షరతులు మరియు నిబంధనలు కస్టమరు మరియు ఆర్‌బిఎల్ బ్యాంక్ మధ్య ఒప్పందమును రూపొందిస్తాయి.
14. ఒకవేళ అవసరమైనచో లేదా చట్టము, నియమాలు లేదా నిబంధనలచే అనుమతించబడినచో లేదా ఎవరైనా ప్రభుత్వ లేదా నిబంధనాయుత అధికారి యొక్క కోరిక మేరకు లేదా మోసాలను నివారించే ఉద్దేశ్యం కోసం, లేదా ప్రజా ప్రయోజనార్థం అట్టి వెల్లడింపు అవసరమైనచో, కస్టమరు యొక్క నిర్దిష్ట సమ్మతి లేకుండానే బ్యాంకు కస్టమర్ (ల) ఖాతా గురించిన సమాచారమును వెల్లడి చేయవచ్చు.
15. ఆర్థిక మరియు/లేదా ఆర్థికేతర స్వభావం రెండింటికీ సంబంధించిన ఖాతాకు సంబంధించి ఆర్‌బిఎల్ బ్యాంకుకు ఏవైనా సూచనలు కస్టమరు అధీకృత మార్గాల ద్వారా మాత్రమే అందిస్తారు, అవి ఆ సమయంలో అమల్లో ఉన్న నియంత్రణ అవసరాల ఆధారంగా బ్యాంకుచే పేర్కొనబడతాయి. ఆర్‌బిఎల్ బ్యాంక్ అధీకృత మార్గాల ద్వారా రాని సూచనలపై చర్య తీసుకోవాలని ఆశించబడదు కానీ అసాధారణ పరిస్థితుల క్రింద అటువంటి సౌకర్యాలను అందించడానికి గాను తన స్వంత విచక్షణతో వ్యవహరించే హక్కును కలిగి ఉంది.
16. బ్యాంక్ సమాచారం కోసం మాత్రమే అలర్టుల సౌకర్యాన్ని అందించవచ్చు మరియు దాని స్వంత విచక్షణ అనుసారం దానిని నిలిపివేయవచ్చు. ప్రస్తుతమున్న నిబంధనలచే తప్పనిసరియైనట్టి అలర్టులు అన్నీ ఖర్చు లేకుండా ఉచితంగా పంపించబడతాయి. ఖాతాలపై లావాదేవీలు ఇప్పటికే అమల్లో ఉన్న బ్యాంకింగ్ ఆచరణ ద్వారా మార్గనిర్దేశం చేయబడుతూనే ఉంటాయి మరియు ఉత్తమ ప్రయత్నం ఆధారంగా బ్యాంక్, ముందస్తు-పేర్కొనబడిన అలర్టులు కొన్నింటిని ప్రదర్శించవచ్చు. అయినప్పటికీ, సమయపాలన, సంపూర్ణత్వం, కచ్చితత్వం మరియు విజయవంతంగా అందజేత లేదా అలర్ట్ యొక్క స్వీకారానికి బ్యాంక్ బాధ్యులు కాబోదు లేదా బాధ్యత వహించదు.

17. ఏవైనా సూచనల యొక్క ఉత్తరప్రత్యుత్తరాలు/అందజేత లేదా బ్యాంకుచే వాటి కమ్యూనికేషన్ అన్నియునూ రిజిస్టర్డ్ చిరునామా మరియు/లేదా ఇమెయిల్ చిరునామా మరియు లేదా/బ్యాంకుతో రిజిస్టర్ చేయబడిన నంబర్ పైన మాత్రమే చేయబడతాయి. వాటిలో ఏదైనా అందనందుకు బ్యాంకు ఏ విధంగానూ బాధ్యత వహించబోదు.
18. భారతదేశంలో మంచి మరియు సహేతుకమైన బ్యాంకింగ్ అభ్యాసాన్ని ప్రోత్సహించడానికి ఒక స్వతంత్ర సంస్థ అయినట్టి బ్యాంకింగ్ కోడ్స్ అండ్ స్టాండర్డ్స్ బోర్డ్ ఆఫ్ ఇండియా (బిసిఎస్‌బిఐ)లో ఆర్‌బిఎల్ బ్యాంక్ సభ్యత్వం కలిగి ఉంది. కస్టమర్ల పట్ల బ్యాంకుల బిసిఎస్‌బిఐ నియమావళి యొక్క నిబద్ధతను మీరు, మా వెబ్‌సైట్ www.rblBank.com పైన చూడవచ్చు.
19. కస్టమర్ వినతుల వేగవంతమైన మరియు సమర్థవంతమైన పరిష్కారం కోసం బ్యాంక్ స్పష్టంగా పేర్కొనబడిన ఫిర్యాదుల పరిష్కార ప్రక్రియను కలిగి ఉంది. మీ విజ్ఞప్తులను రిజిస్టర్ చేసుకోవడానికి గాను, దయయుంచి బ్రాంచ్ మేనేజరును లేదా మా ఫోన్ బ్యాంకింగ్ ఎగ్జిక్యూటివ్‌లను సంప్రదించండి. మీ విజ్ఞప్తులను రిజిస్టర్ చేయడానికి మీరు మమ్మల్ని www.rblBank.com పై కూడా సందర్శించవచ్చు. ఒకవేళ అవసరమైతే, విజ్ఞాపనను మీ ప్రాంతం యొక్క రీజినల్ నోడల్ అధికారికి లేదా ప్రధాన నోడల్ అధికారికి పంపించవచ్చు. నోడల్ అధికారుల సంప్రదింపు వివరాలు మా బ్రాంచీల యందు మరియు వెబ్‌సైట్ పైన ప్రదర్శితమై ఉన్నాయి. ఫిర్యాదుల పరిష్కార ప్రక్రియ కోసం దయచేసి లింక్‌ని చూడండి: https://bit.ly/4dgmUfw

**C. ఆర్‌బిఎల్ బ్యాంక్ యొక్క డిక్లరేషన్:**

బకాయిలు వసూలు చేసుకోవడానికి గాను ఆర్‌బిఎల్ బ్యాంకు రికవరీ సంస్థల సేవలను వినియోగించుకోవచ్చు. సిబ్బంది సభ్యులందరూ లేదా బ్యాంకుకు ప్రాతినిధ్యం వహించడానికి అధికారం ఉన్న ఏ వ్యక్తి అయినా ఋణగ్రహీతలతో తమ లావాదేవీలను నియంత్రించే సమంజసమైన పద్ధతులు మరియు ప్రవర్తనా నియమావళిని అనుసరించాల్సి ఉంటుంది. బ్యాంక్ తన ఉద్యోగులు మరియు/లేదా రికవరీ సంస్థలు/సేవా ప్రదాతల యొక్క అనుచిత ప్రవర్తనకు అన్ని సమయాల్లోనూ జవాబుదారీగా ఉంటుంది మరియు ఋణగ్రహీతచే లేవనెత్తబడిన ఫిర్యాదులకు సకాలంలో పరిష్కారాన్ని అందిస్తుంది.

**D. నిర్దిష్ట ఈ-కేవైసీ కి షరతులు :**

ఆధార్ /అనుసంధానం చేయడానికి సమ్మతి: నేను/మేము ఇందుమూలంగా నా/మా ఖాతాను ఆధార్ తో అనుసంధానం చేయడానికి ఆర్‌బిఎల్ బ్యాంకుకు అధికారం ఇస్తున్నాను/ము. నేను/మేము నా/మా ఆధార్ నంబరును సమర్పిస్తున్నాము మరియు ఈ క్రింది వాటికి స్వచ్ఛందంగా సమ్మతిని ఇస్తున్నాను/ము:

- యుఐడిఎఐ నుండి నన్ను అధీకృతం చేయడానికి నా/మా ఆధార్ వివరాలు ఉపయోగించుట.
- నాకు SMS హెచ్చరికలు పంపడానికి గాను, దరఖాస్తు ఫారములో సమర్పించిన నా/మా మొబైల్ నంబర్‌ను ఉపయోగించడం.
- బ్యాంకుతో ఉన్న నా ప్రస్తుత/ కొత్త/ భవిష్యత్ ఖాతాలు మరియు కస్టమర్ ప్రొఫైల్ (సిఐఎఫ్) అన్నింటికీ ఆధార్ నంబరును అనుసంధానం చేయుట.

నేను ఆర్‌బిఎల్ బ్యాంక్ వారికి ఈ అధికారం ఇస్తున్నాను: నా లోన్ బట్వాడా పత్రాల అంగీకార స్వీకారం యొక్క ఉద్దేశ్యం కోసం యుఐడిఏఐ యొక్క ఆధార్ ఆధారిత బయోమెట్రిక్ సేవల ద్వారా నా గుర్తింపు యొక్క అధీకరణ కోసం నా ఆధార్/వర్చువల్ ఐడి వివరాలను ఉపయోగించడం.

నేను పై షరతులు మరియు నిబంధనలను నేను అంగీకరిస్తున్నాను.

ఋణగ్రహీత సంతకం/ బొటనవ్రేలి ముద్ర

ఋణగ్రహీత పేరు: ________________